

హమాలీవాడలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు



దండేపల్లి : బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నడిపెల్లి విజిత్‌రావు

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- మంచిర్యాలలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఇంటింటా ప్రచారం



మంచిర్యాలలోని అశోక్‌రోడ్‌లో ఇంటింటా ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



లక్షెట్టిపేట : 14వ వార్డులో నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, నవంబర్ 7: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో అభివృద్ధి చేసిన వారిని గుర్తించి వారికే ఓటు వేయాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని 16వ వార్డు అశోక్‌రోడ్, హమాలీవాడ ప్రాంతాల్లో ఎమ్మెల్యేతో పాటు ఆయన తనయుడు, బీఆర్ఎస్ యూత్ నాయకుడు విజిత్‌రావు ఇంటింటా ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరిస్తూ ముందుకు సాగారు. నియోజకవర్గాన్ని, మంచిర్యాల జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయడంతోపాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేసిన తనను మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దివాకర్‌రావు ఓటర్లను కోరారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి అయిన తనను గెలిపించాలని కోరారు. కేసీఆర్ బీమా పేరుతో తెల్ల రేషన్ కార్డుఉన్న ప్రతి కుటుంబానికి రూ.ఐదు లక్షల బీమా అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాల్లోని మహిళలకు జీవన భృతికింద రూ. మూడు వేలు అందిస్తారని, రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని, కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకం కింద రూ. 15 లక్షల ఆరోగ్య భీమా పథకం వర్తింపజేయడం జరుగుతుందని, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించడం జరుగుతుందని, పేదలకు ఇండ్ల స్థలాలు, అగ్రవర్ణ పేద పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటుచేయడం జరగుతుందని అన్నారు. అన్నపూర్ణ పథకం కింద తెల్లరేషన్‌కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీచేయడం జరగుతుందని, ఆసరా పథకం కింద పెన్షన్‌ను దశల వారిగా రూ. ఐదు వేలకు పెంచడం, వికలాంగులకు రూ. ఆరు వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుబంధు కూడా దశల వారిగా ఎకరానికి రూ 16 వేలకు పెంచుతారని పేర్కొన్నారు. ఇప్పటికే చెప్పని పథకాలను కూడా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోలో చెప్పిన అంశాలను మూడోసారి అధికారంలోకి రాగానే అమలు చేస్తారని అన్నారు.ఇప్పటికే మంచిర్యాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రధాన రహదారులపై రూ. నాలుగు కోట్లతో జంక్షన్‌లను ఏర్పాటుచేయడం జరుగుతుందని, త్వరలోనే అవి పూర్తి అవుతాయని, సున్నంబట్టి వాడ నుంచి ఇందారం క్రాస్ వరకు రోడ్ల వెడల్పు పనులు పూర్తి కావచ్చాయని, వాహనాలు సాఫీగా వెళ్తున్నాయని అన్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం వెలుగులతో కొత్తదనాన్ని సంతరించుకున్నదని చెప్పారు. ఐబి చౌరస్తానుంచి శ్రీనివాస గార్డెన్ వరకు ఆరువరుసల రహదారి పనులు ప్రారంభమయ్యాయని, త్వరలోనే ఈ పనులు కూడా పూర్తవుతాయని అన్నారు. ఎన్నికల సమయంలోనే మీ ముందుకు వచ్చే ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటేనే మన రాష్ట్రం, మన జిల్లాలు, మన పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వసుంధర, కౌన్సిలర్లు బోరిగం శ్రీనివాస్, నల్ల శంకర్, పోరెడ్డిరాజు, శ్రీరాముల సుజాత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం, నాయకులు పల్లపు తిరుపతి, చంద్రశేఖర్ హండే , రవీందర్ రావు, కార్కూరి చంద్రమౌళి, బగ్గని రవి, బోరె యాదగిరి, రాజబాబు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కే ఓటు వేయాలి : ఎమ్మెల్యే దివాకర్‌రావు**

లక్షెట్టిపేట, నవంబర్ 7: విలువైన ఓటును ప్రభుత్వానికి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు అన్నారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని 14వ వార్డులో మంగళవారం ఎమ్మెల్యే నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఓటర్లకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రాంతం కాంగ్రెస్ నాయకుల చేతిల్లో కష్టాల్లో పడుతున్న నేపథ్యంలో ఉద్యమం చేసి తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్నామని సాధించుకున్న పదేళ్లల్లో 50 ఏండ్లలో జరగని అభివృద్ధి చేసి చూపిన ఘనత మన బీఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ముందుకు సాగిన బీఆర్ఎస్ పార్టీ మన తెలంగాణలో మంచి ప్రాజెక్టులు కట్టి వ్యవసాయ రంగానికి రైతులకు పెద్ద పీట వేసిన సంగతి మనం చూస్తున్నామన్నారు. ఒక్క పంట కూడా పండని మన ప్రాంతం రైతులు ఇప్పుడు మూడు పంటలు వేసుకునేందుకు నీరు, పెట్టుబడి, ఉచిత విద్యుత్ ఇస్తుందన్నారు. గత ప్రభుత్వాల పాలనలో పింఛన్లు కూడా రెండు వందలు మాత్రమే ఉండేదని కానీ ఇప్పుడు రూ.2 వేల పింఛన్, దివ్యాంగులకు రూ.3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారులు చేజిక్కించుకునేందుకు బీఆర్ఎస్‌పై కాంగ్రెస్, బీజేపీలు ఆరోపణలు చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ గొల్ల కాంతయ్య, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, ఓరుగంటి శ్రీకాంత్, సాయిని సుధాకర్, మెట్టు కల్యాణిరాజు, ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు నూనె ప్రవీణ్, నాయకులు పెట్టెం తిరుపతి, నడిమెట్ల రాజన్న, బోడ సతీశ్ రెడ్డి, వొజ్జల శ్రీనివాస్, అంకతి కిషన్, గరిసె రవీందర్, నయీం, చాంద్, లెనిన్, సుధాకర్, షాబొద్దీన్, మహేందర్, ప్రభాకర్, గంప రాజేశం, ప్రకాశ్, షౌకత్, శాంతికుమార్, పల్లెర్ల సురేశ్, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

దండేపల్లి, నవంబర్7: దండేపల్లి మండల కేంద్రంతో పాటు, నంబాల, నెల్కివెంకటాపూర్ గ్రామాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావుకు మద్దతుగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి దివాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**


దండేపల్లికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా విజిత్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దివాకర్‌రావు కారు గుర్తుకు ఓటేసీ భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ భూమన్న, పట్టణ అధ్యక్షులు సత్యం, నాయకులు సత్యం, మురళి, లింగారెడ్డి, తదితరులు ఉన్నారు.

**బీఆర్ఎస్ గెలిస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్**

సీసీసీ నస్పూర్, నవంబర్ 7: బీఆర్ఎస్‌ను గెలిపిస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్ వస్తుందని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు తెలిపారు. నస్పూర్ 21వ వార్డు కౌన్సిలర్ బేర సత్యనారాయణ ఆధ్వర్యంలోమున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. సీఎం కేసీఆర్‌కు మద్దతుగా కారు గుర్తు ఓటేసి గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేరుగు పవన్, అన్నయ్య, రౌతు రజిత, వంగ తిరుపతి, పూదరి కుమార్, బెడికె లక్ష్మి, కమలాకర్‌రావు, రాజేంద్రపాణి, తిప్పని రామయ్య, భూపతి మధూకర్, బాకం నగేశ్, పానుగంటి సత్తయ్య, రఫిక్‌ఖాన్, అడ్లకొండ రవిగౌడ్, గుమ్మడి శ్రీనివాస్, నోముల నరేందర్‌రెడ్డి, జాడి భానుచందర్, చిట్టంపల్లి నరేశ్, గోళ్ల నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.



నస్పూర్‌లో మాట్లాడుతున్న నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు



దండేపల్లి : వెంకటాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఇంటింటా ప్రచారం చేసిన జాన్సన్‌నాయక్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్

జన్నారం, నవంబర్ 7 : మండలంలోని లింగయ్యపల్లె, చింతలపల్లె, ఇప్పలపల్లె, బాదంపెల్లి, పొనకల్, గాంధీనగర్, గ్రామాల్లో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జాన్సన్‌నాయక్‌కు ఆయా గ్రామాల్లో మగళహారతులతో స్వాగతం పలికారు. లిగయ్యపల్లె గ్రామంలోని హనుమాన్ మందిరంతో ప్రత్యక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారంను ప్రారంబించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యాని ఫెస్టోను వివరించారు. కారు గుర్తు ఓటు వేసి కేసీఆర్ మళ్లీ సీఎం చేయాలని, మరింత అభివృద్ధి సాధించుకోవాలని సూచచించారు. మండల కేంద్రంలో వారసంతలో ప్రచార ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, కోఅప్సన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జిల్లా డైరెక్టర్ సిటిమల్ల భరత్‌కుమార్, మహ్మద్ రియాజొద్దీన్, జక్కు భూమేశ్, వీ లచ్చన్న, బీ ప్రభుదాస్,సులువ జనార్ధన్, రాజేశ్వర్, విజయ్, సీపతి అనందం, అయాగ్రామల ప్రజలు బీఆర్ఎస్‌నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కవ్వింపు చర్యలు : బీఆర్ఎస్



బహిరంగ చర్చకు పెద్ద ఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

సీసీసీ నస్పూర్, నవంబర్ 7: ఎన్నికల్లో ఎలాగైనా గెలవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని నస్పూర్ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం నస్పూర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ బహిరంగ చర్చ కార్యక్రమం ఉద్రిక్తలకు దారితీసింది. రెండు రోజులుగా కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధీటుగా సమాధానం చెబుతుండడంతో ఆది కాస్తా బహిరంగ చర్చకు దారితీసింది. అభివృద్ధి, సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమైన ఇరు పార్టీల నాయకులు మంగళవారం సీసీసీ కార్నర్ వద్దకు తరలివచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇరు పార్టీల మధ్య వాదోపవాదాలు జరిగాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఇరువర్గాలను చెదరగొట్టారు. మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ తోట సంజీవ్, ఎస్ఐ రవికుమార్, రాజేశ్ సీసీసీ కార్నర్ వద్దకు చేరుకుని  ఇరు పార్టీల నేతలను అక్కడి నుంచి పంపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కోల్ బెల్ట్‌లో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక, అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

## ఐటీ రద్దుకు సీఎం హామీ ఇవ్వడంపై హర్షం

శ్రీరాంపుర్, నవంబర్ 7 : సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అలవెన్సలు(పెర్క్స్)పై ఐటీ రద్దుకు హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని టీబీజీకేఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, ఏరియా చర్చల ప్రతినిధులు పెట్టం లక్ష్మణ్, కుమారస్వామి పేర్కొన్నారు. తెలంగాణా హ్యాట్రిక్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 రోజుల్లోగానే సింగరేణి కార్మికులకు అలవెన్సలు(పెర్క్స్)పై ఆదాయపు పన్ను రద్దుకు ఆదేశాలు ఇస్తామని చెప్పారు. దీంతో 40 వేల మంది కార్మికులకు 15 నుంచి 30 వేల రూపాయల వరకు ఆర్థిక లాభం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో మూడు నామినేషన్‌లు దాఖలు

నస్పూర్, గర్మిళ్ల, చెన్నూర్, బెల్లంపల్లి, నవంబర్ 7 : జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంగళవారం మూడు నామినేషన్‌లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో స్వతంత్ర్య అభ్యర్థి గవ్వల శ్రీకాంత్, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా నందిపాటి రాజు, మంచిర్యాల నియోజకవర్గంలో బీజేపీ అబ్యర్థిగా రఘునాథ్‌రావు వెరబెల్లి నామినేషన్‌దాఖలు చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి నామినేషన్‌లు దాఖలు కాలేదని తెలిపారు. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు దాఖలు చేయవచ్చని తెలిపారు. బెల్లంపల్లిలో నాలుగవ రోజు మంగళవారం ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎన్నికల అధికారి రాహుల్ తెలిపారు.